ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 01.05.2024 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచ తొలి దృశ్య , శ్రవణ సదస్సు - వేవ్స్ 2025 ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ముంబైలో ప్రారంభించారు.

2. కులగణన ఎప్పటి లోగా పూర్తి చేస్తారో కేంద్ర ప్రభుత్వం వెల్లడించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

3. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కులగణన నిర్ణయం సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదాన్ని సాకారం చేస్తుందని బిజెపి ఎంపి డాక్టర్ కె. లక్ష్మణ్ తెలిపారు.

4. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే రాష్ట్ర వ్యాప్తంగా స్ఫూర్తిదాయకంగా జరుపుకుంటున్నారు.

## INDIA - WAVES SUMMIT

ప్రపంచ తొలి దృశ్యశ్రవణ వినోద సదస్సు వేవ్స్ 2025ను ఈరోజు ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్ లో మన దేశం నిర్వహిస్తోంది. నాలుగు రోజులపాటు జరిగే ఈ సదస్సును ప్రధానమంత్రి నరేంద్రమోది ప్రారంభించారు. దృశ్య శ్రవణ వినోద పరిశ్రమ భవిష్యత్తుపై చర్చలు జరిపేందుకు ఇది ఒక అంతర్జాతీయ వేదికగా మారనుంది . భారత్ మీడియా , ఎంటర్టైన్మెంట్, డిజిటల్ ఆవిష్కరణలకు కేంద్రంగా కొనసాగుతున్న నేపథ్యంలో సృజనకారులు, దేశాల అనుసంధానం అనే ఇతివృత్తంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు . చలనచిత్రాలు ఓటి టీ,

గేమింగ్, కామిక్స్ , డిజిటల్ మీడియా , కృత్రిమ మేధస్సు , ప్రసారాలు నూతన సాంకేతిక పరిజ్ఞానాల వంటి రంగాల్లో భారత్ సాధించిన విజయాలను ప్రతిభింబించే విధంగా ఈ సదస్సు జరుగుతుంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతు... సృజనకారులకు, కళాకారులకు ఈ వేదిక అద్భుతంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

**సౌండ్ బైట్ ... మోదీ**

NSD

**ముఖ్యమంత్రి-కులగణన:**

జనాభా లెక్కలతో పాటూ కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించారు. హైదరాబాద్ లో ఈ ఉదయం ముఖ్యమంత్రి విలేకరులతో మాట్లాడుతూ... జనగణనతో కులగణన ఎప్పటిలోగా పూర్తి చేస్తారో కేంద్ర ప్రభుత్వం వెల్లడించాలని, అలాగే , కులగణనకు అనుసరించే విధానాలపై అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం కేంద్ర మంత్రులతో కూడిన కమిటీతో పాటు, అధికారులతో కూడిన మరో కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఇప్పటికే రాష్ట్రంలో కులగణన చేసి , దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందనీ , ఈ విషయంలో కేంద్రంతో తమ అనుభవాలను పంచుకోవడానికి సిద్దంగా ఉన్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

----MSL

**TPCC- కుల గణన:**

దేశ వ్యాప్తంగా కులగణన ఎప్పుడు చేపట్టేదీ కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని PCC అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో ఒక ప్రకటన విడుదల చేస్తూ, BJP నాయకులకు వెనుకబడిన కులాల పట్ల చిత్త శుద్ధి ఉంటే BC లకు 42 శాతం

రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని , రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి ఎత్తివేసేలా చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.

-----MSL

**కులగణన - లక్ష్మణ్**

దేశ వ్యాప్తంగా కులగణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం పట్ల బిజెపి ఎంపి డాక్టర్ కె. లక్ష్మణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కీలక నిర్ణయం తీసుకున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీని ఆయన అభినవ అంబేద్కర్ గా అభివర్ణించారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదాన్ని ఈ నిర్ణయం సాకారం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జరిపిన కులగణన అశాస్త్రీయంగా ఉందని డాక్టర్ లక్ష్మణ్ విమర్శించారు.

ఎం.ఎస్.ఎం

**బీజేపీ ఆధ్వర్యంలో కులగణన సంబురాలు**

జనగణనతో పాటే.. కులగణనను నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో కరీంనగర్ జిల్లాలో వివిధ రంగాల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ లో భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి , మిఠాయిలు పంచుతూ సంబరాలు నిర్వహించారు.

పిటిసి, కరీంనగర్

**ములుగు జిల్లా**

ములుగు జిల్లాలో పండిన ధాన్యాం మొత్తాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఈ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని రాష్ట్ర పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. ములుగు కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో జరిగిన

సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. FAQ ధాన్యం మాత్రమే కొనుగోలు చేసి, కేటాయించబడిన రైస్ మిల్లులకు పంపాలని అదికారులను మంత్రి ఆదేశించారు.

**పిటిసి, ములుగు**

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**మే డే**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా స్ఫూర్తిదాయకంగా జరుపుకుంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా కార్మిక హక్కుల దినోత్సవంగా జరుపుకుంటున్న మే డే సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సభలు, సమావేశాలు వేడుకగా జరుపుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో అధికారికంగా జరుపుతున్న వేడుకల్లో శ్రమ శక్తి , ఉత్తమ యాజమాన్య పురస్కారాలను ప్రదానం చేస్తున్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు తమ కార్యాలయాల్లో కార్మిక విభాగాల జెండా ఎగురవేసి సంబురాలు జరుపుకున్నారు. మేడే సందర్భంగా, ప్రదేశ్ కాంగ్రెసు కార్యలయం గాంధీ భవన్ లో జాతీయ పతాకంతో పాటూ, INTUC పతాకం ఆవిష్కరించారు. INTUC, సేవాదళ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కాగా , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మే డే శుభాకాంక్షలు తెలియజేస్తూ , తమ ప్రభుత్వ పాలనలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ స్ఫూర్తి అన్ని రంగాలకు విస్తరిస్తుందని , కార్మికులకు సముచిత గౌరవం లభిస్తుందని చెప్పారు. అసంఘటిత రంగంలో పని చేస్తున్న గిగ్ , ప్లాట్ ఫాం వర్కర్స్ సంక్షేమ బిల్లు- 2025 త్వరలో అమలులోకి తెస్తామని వెల్లడించారు. పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. మే డే సందర్భంగా

సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు , కమ్యూనిస్ట్ పార్టీల ఆధ్వర్యంలో హైదరాబాద్ నారాయణగూడ నుంచి ర్యాలీ నిర్వహించారు.

---MSL

**పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల**

నాగర్‌కర్నూల్ జిల్లాలో నిర్మిస్తున్న పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి , పర్యాటక, శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , కలెక్టర్ బాదావత్ సంతోష్ , నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన ఎల్లూరు రిజర్వాయర్ ను ఈ బృందం పరిశీలించింది. అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రులు ప్రస్తుత పనుల పురోగతిని , చేపట్టాల్సిన చర్యలను అడిగి తెలుసుకున్నారు.

పిటిసి, నాగర్ కర్నూల్

**నల్లగొండ జిల్లా**

ఎలిమినెటి మాధవరెడ్డి ప్రధాన కాల్వకు కాంక్రీట్ లైనింగ్ చేసేందుకు ప్రభుత్వం 442 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ పరిపాలన అనుమతులు జారీ చేసింది. దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న ఎలిమినెటి మాధవరెడ్డి ఎస్ ఎల్ బి సి కాలువ కు సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ కు 442 కోట్ల రూపాయలు కేటాయిస్తూ ఈ మేరకు నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రధాన కాల్వకు నిధులు మంజూరు చేయటంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పిటిసి, నల్గొండ

**వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈరోజు నుంచి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ప్రారంభమయ్యాయి. జూన్ 5 వరకు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 30 శిబిరాల్లో వివిధ క్రీడాంశాల్లో నిపుణులతో మెలకువలు నేర్పిస్తారు. క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారికి తదుపరి ఉన్నత స్థాయి శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా యువజన , క్రీడల అధికారి ఎం.పరంధామ రెడ్డి.. మా ఆకాశవాణి ప్రతినిధికి తెలిపారు.

బైట్ ... ఎం.పరంధామ రెడ్డి.

PTC-B.KGM

**మూసీ నది**

మూసీనదిలోకి మురుగు ప్రవాహం నిలువరించాలనే లక్ష్యంతో మూసీనది పరివాహక ప్రాంత అభివృద్ధి సంస్థ ( MRDCL) కీలక చర్యలు ప్రారంభించింది. నదికి ఇరువైపులా భారీ మురుగు ట్రంకు లైన్లు నిర్మించాలని నిర్ణయించింది. 3 వేల 100 కోట్ల రూపాయలతో రెండు దశల్లో పనులు చేపట్టి, రెండేళ్లో పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది.

**డెస్క్**

**వాతావరణం**

రానున్న రెండు రోజుల్లో రాష్ట్రంలో పలు జిల్లాలో ఉరుములు , మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాది కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూరాపేట, మహబూబాబాద్, వరంగల్, హనమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రీ భువనగిరి , రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి , వికారాబాద్, మహబూబ్ నగర్ , నాగర్ కర్నూల్ , వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

పిఎస్

**DAY IPL CRICKET**

ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా ఈ రోజు జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ - ముంబై ఇండియన్స్ తో తలపడ తుంది. ఈ మ్యాచ్ సాయంత్రం ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది.

ఎండ్

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి 3 గంటలకు జాతీయ వార్తలు వింటారు.